కానీ కొంతమంది మాట్లాడుతూ ఉంటారు. కానీ అవి అర్థం లేనివిగా ఉంటాయి. అదేవిధంగా ఆత్మికంగా మూర్ఛితులుగా అయిన వారు కూడా తమ యొక్క స్పష్టీకరణ చాలా చేస్తారు. కానీ అవి అర్థం లేకుండా ఉంటాయి. రెండు నెలలు యొక్క విషయం, ఆరు నెలల యొక్క పాత విషయాలు, అక్కడి - ఇక్కడి విషయాలు మాట్లాడుతూ ఉంటారు. ఇదే ఆత్మికంగా మూర్ఛపోవటం. కన్ను అనేది చిన్నదే కానీ జాలం చాలా పెద్దగా ఉంటుంది. దీని నుండి తొలగించుకోవడానికి చాలా సమయం పడుతుంది. ఎందుకంటే జాలం యొక్క ఒక్కొక్క తాడుని త్రెంచడానికి ప్రయత్నం చేస్తారు. జాలం (వల) ఎప్పుడైనా చూసారా? మీ ప్రదర్శినిలోని చిత్రంలో కూడా ఉంది కదా? జాలాన్ని సమాప్తి చేసుకునే సాధనం- మొత్తం జాలాన్ని మీరే తినేయండి.అంటే దానిని సమాప్తి చేయండి. సాలెపురుగు కూడా తన జాలాన్ని తనే తినేస్తుంది. ఈవిధంగా విస్తారంలోకి వెళ్ళకుండా విస్తారానికి బిందువు పెట్టి బిందువులో నింపండి. బిందువుగా అయిపోండి. బిందువు పెట్టేయండి. బిందువులో ఇమిడిపోండి. అప్పుడు సమయం పొదుపు అవుతుంది, శ్రమ నుండి విడిపించబడతారు. బిందువుగా అయ్యి బిందువులో లీనమైపోండి. జాలంలో చిక్కుకుని మూర్ఛితులుగా అయ్యే స్థితి మంచిదా లేక బిందువుగా అయ్యి బిందువులో బీజం అవ్వటం మంచిదా అనేది ఆలోచించుకోండి. బాబాకి ప్రియమైనది ఏది అయ్యింది? లవలీనం అయిపోండి.

ఇప్పుడు వృక్షం కూడా పరివర్తన అవ్వవలసిందే. వృక్షం శిథిలం అయిపోతే చివరికి ఏమి ఉంటుంది? ఆదిలోను బీజమే ఉంటుంది మరియు అంతిమంలో కూడా బీజమే మిగిలి ఉంటుంది. ఇప్పుడు ఈ పాత వృక్షం పరివర్తన అయ్యే సమయం కనుక వక్షంపై మాస్టర్ బీజరూపస్థితిలో స్థితులైపోండి. బీజం బిందువే. మొత్తం జ్ఞానం, గుణాలు, శక్తులు అన్నీ బిందువులో ఇమిడి ఉంటాయి. దీనినే బాబా సమానమైన స్థితి అంటారు. బాబా సింధువుగా ఉంటూ కూడా బిందువుగా ఉంటారు. ఈ విధమైన బీజరూపస్థితి ఎంత ప్రియమైనది. ఈ స్థితిలో సదా స్థితులవ్వండి. కనుక ఏమి చేయాలో అర్థమైందా?

ఈవిధంగా సర్వ అధికారి మరియు సర్వ త్యాగి ఆత్మలకు, సదా మూర్ఛితం యొక్క జాలం నుండి ముక్తి అయ్యేవారికి, మాస్టర్ బీజరూప స్థితిలో లవలీనమై ఉండేవారికి, రాజఋషి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## లౌకిక మరియు అలౌకిక సంబంధాల యొక్క త్యాగం .....8-4-82

ఈరోజు బాప్‌దాదా తన యొక్క మహాదాని, వరదాని, విశేష ఆత్మలను చూస్తున్నారు. మహాదాని, వరదానిగా అవ్వడానికి ఆధారం -మహాత్యాగిగా అవ్వాలి. మహాత్యాగిగా కాకుండా మహాదాని, వరదానిగా కాలేరు.మహాదాని అంటే లభించిన ఖజానాలను స్వార్థంగా ఉపయోగించ కుండా సర్వ ఆత్మల కొరకు ఉపయోగించే నిస్వార్థ ఆత్మలు. స్వార్థానికి అతీతంగా అయ్యే ఆత్మయే మహాదానిగా అవుతుంది. వరదాని అంటే సదా స్వయం గుణాలు,శక్తులు మరియు జ్ఞానం యొక్క ఖజానాలతో సంపన్నంగా ఉంటారు మరియు సదా సర్వాత్మలపట్ల శ్రేష్ఠ భావన, శుభ భావన మరియు సర్వులపట్ల కళ్యాణ భావన ఉంటుంది. ఈవిధమైన శ్రేష్ఠ కామన కలిగి, సదా దయాహృదయం, విశాల హృదయం కలిగిన ఆత్మ వరదానిగా అవుతుంది. దీని కొరకు మహాత్యాగిగా


Created by Universal Document Converter

అవ్వటం చాలా అవసరం. త్యాగం యొక్క పరిభాష కూడా చెప్పాను కదా! మొదటి త్యాగం - మీ దేహస్మృతి యొక్క త్యాగం. రెండవది - దేహసంబంధాల యొక్క త్యాగం. దేహసంబంధంలో మొదటి విషయం కర్మేంద్రియాల యొక్క సంబంధం గురించి చెప్పాను - ఎందుకంటే ఈ కర్మేంద్రియాలతో 24 గంటలు సంబంధం ఉంటుంది. ఇంద్రియాజీత్‌గా అవ్వటం, అధికారి ఆత్మగా అవ్వటం - ఇది రెండవ అడుగు. దీని యొక్క స్పష్టీకరణ కూడా విన్నారు. ఇప్పుడు ఇక మూడవ విషయం - దేహంతో పాటు వ్యక్తుల యొక్క సంబంధం. దీనిలో లౌకిక మరియు అలౌకిక సంబంధాలు రెండూ వస్తాయి. ఈ రెండు సంబంధాలలో మహాత్యాగి అంటే నష్టోమోహగా అవ్వాలి. నష్టోమోహ అయిన వారి గుర్తు - రెండు సంబంధాలలో, ఎవరిపై అసహ్యం (ఈర్ష్య) ఉండకూడదు, ఎవరిపై తగుల్పాటు లేదా లొంగుపాటు ఉండదు. ఒకవేళ ఎవరిపైన అయినా అసహ్యం ఉంటే ఆ ఆత్మ యొక్క అవగుణాలు మరియు మీ మనస్సుకి ఇష్టం లేని కర్మ మాటిమాటికి మీ బుద్ధిని విచలితం చేస్తాయి, వద్దనుకున్నా కానీ సంకల్పంలో, మాటలో, కర్మలో స్వప్నంలో కూడా ఆ వ్యతిరేక చింతన స్వతహాగా నడుస్తూ ఉంటుంది. బాబాని స్మృతి చేస్తుంటారు కానీ ఆ ఆత్మ ఎదురుగా వస్తుంది. మనస్సు యొక్క లొంగుపాటు అనే విషయంలో, వద్దనుకున్నాకానీ మనకి తగుల్పాటు ఉన్న ఆత్మ తనవైపుకి ఆకర్షించుకుంటుంది. తగుల్పాటు ఉన్న ఆత్మ గుణాలు మరియు స్నేహం అనే రూపంలో ఆకర్షిస్తుంది కానీ ఈర్ష్య ఉన్న ఆత్మతో స్వార్ధం ఉంటుంది ఆ స్వార్ధం పూర్తి అవ్వని కారణంగా ఆ స్వార్ధం బుద్ధిని విచలితం చేస్తుంది.

ఈర్ష్యకి బీజం - స్వార్ధం యొక్క సూక్ష్మ రూపం అంటే కావాలి అనే భావన. ఇది చేయాలి, ఇది చేయకూడదు, ఇది జరగాలి, ఇలా కావాలి అనే కోరిక ఆ ఆత్మతో వ్యర్ధ సంబంధాన్ని జోడింపచేస్తుంది. ఈర్ష్య భావన ఉన్న ఆత్మ పట్ల సదా వ్యర్ధచింతన నడుస్తుంది అందువలన పరదర్శన చక్రధారిగా అవుతారు. కానీ ఈ వ్యర్ధ సంబంధం కూడా నష్టోమోహగా అవ్వనివ్వదు. ప్రేమతో మోహం ఉండదు కానీ కష్టం యొక్క అనుభవం ఉంటుంది. మరలా నేను విసిగిపోయాను అంటారు. విసిగించే విషయంపై బుద్ధి వెళ్ళిపోతూ ఉంటుంది కదా! సమయం కూడా వ్యర్ధం అవుతుంది, బుద్ధి కూడా అటువైపు వెళ్ళిపోతుంది మరియు శక్తులు కూడా వ్యర్ధం అయిపోతాయి. ఈ సంబంధం ఒక విషయం అయితే ఇక రెండవది వినాశీ స్నేహం మరియు ప్రాప్తి ఆధారంగా లేక అల్పకాలిక తోడు అయిన కారణంగా తగుల్పాటు లేక లొంగుపాటు. ఇది లౌకిక లేదా అలౌకిక రెండు సంబంధాల రూపంలో బుద్ధిని తన వైపు ఆకర్షితం చేస్తుంది. ఏవిధంగా అయితే లౌకికంలో దేహ సంబంధీకుల ద్వారా స్నేహం లభిస్తుంది, తోడు లభిస్తుంది, ప్రాప్తి లభిస్తుంది కనుక వారంటే విశేషంగా మోహం ఉంటుంది కదా! ఆ మోహాన్ని త్రెంచుకోవడానికి పురుషార్ధం చేస్తున్నారు, ఎవరివైపు బుద్ధి వెళ్ళకూడదు అని లక్ష్యంపెట్టుకుంటున్నారు. లౌకికాన్ని వదిలేసిన తర్వాత అలౌకిక సంబంధాలలో కూడా ఇవే విషయాలు బుద్ధిని ఆకర్షితం చేస్తాయి, అంటే బుద్ధిని తమవైపుకి లొంగదీసుకుంటాయి. ఇది కూడా దేహధారి సంబంధమే. ఎప్పుడైనా జీవితంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు, మనస్సులో అలజడి వచ్చినప్పుడు అనుకోనప్పటికీ అల్పకాలిక తోడు ఇచ్చేటువంటి, అల్పకాలిక ప్రాప్తి ఇచ్చేటటువంటి, తగుల్పాటు ఉన్న ఆ ఆత్మయే స్మృతి వస్తుంది. బాబా స్మృతి రారు. మరలా ఈవిధమైన తగుల్పాటు ఉన్న ఆత్మలు తమని తాము రక్షించుకోవడానికి మరియు తమని తాము సత్యంగా రుజువు చేసుకోవడానికి - బాబా అయితే


Created by Universal Document Converter

నిరాకారి లేదా ఆకారి కదా! సాకారంలో ఎవరో ఒకరు కావాలి అంటారు. కానీ ఒకవేళ ఒకే బాబాతో సర్వప్రాప్తులను ఇచ్చే సంబంధం, సర్వ సంబంధాల యొక్క అనుభవం చేసుకుంటే మరియు సదా తోడు అయిన దాతపై స్థిరమైన నిశ్చయం ఉంటే, బాబా నిరాకారి లేదా ఆకారి అయినా కానీ స్నేహం యొక్క బంధనలో బంధించబడి ఉన్నారు అనే విషయం మర్చిపోతున్నారు. సాకారరూపంగా కూడా అనుభవం చేయిస్తారు కానీ అనుభవం అవ్వకపోవడానికి కారణం ఏమిటి? సర్వ సంబంధాలు బాబాతో జోడించాలి అని జ్ఞానం ద్వారా తెలుసుకున్నారు కానీ జీవితంలోకి తీసుకురాలేదు. అందువలనే సాక్షాత్తు సర్వ సంబంధాల యొక్క అనుభవం చేసుకోవటం లేదు. భక్తి మార్గంలో కూడా భక్తి మాలలో శిరోమణి అయిన మీరాకు కూడా సాక్షాత్కారం అవ్వలేదు కానీ సాక్షాత్తుగా అనుభవం చేసుకుంది, మరి అయితే స్వయంగా జ్ఞానసాగరుని జ్ఞానస్వరూప పిల్లలకు, సర్వ ప్రాప్తులకు ఆధారమూర్తి, సదా సహాయకారి అయిన బాబా యొక్క సాకారరూపం అనుభవం అవ్వదా? అయితే మరలా సర్వశక్తివంతుడిని వదిలేసి యథాశక్తికల్గిన ఆత్మలను ఎందుకు తోడు పెట్టుకుంటున్నారు. ఇది కూడా ఒక కర్మల గుహ్య లెక్క, దీనిని కూడా బుద్ధిలో ఉంచుకోండి. కర్మల లెక్క ఎంత గుహ్యమైనదో తెలుసుకోండి. ఏ ఆత్మ ద్వారానైనా అల్పకాలిక తోడు తీసుకున్నారు, లేదా ప్రాప్తికి ఆధారంగా చేసుకుంటున్నారు అంటే ఆ ఆత్మవైపే బుద్ధి యొక్క తగుల్పాటు ఉంటుంది అందువలన కర్మాతీతంగా అవ్వడానికి బదులు కర్మబంధనలో బంధించబడతారు. ఒకరు ఇచ్చారు మరియు రెండవవారు తీసుకున్నారు అంటే – ఆత్మ ఆత్మ నుండి ఇచ్చి పుచ్చుకోవటం అయ్యింది కదా! ఇలా ఇచ్చి పుచ్చుకోవటం ద్వారా ఖాతా తయారయ్యిందా లేక సమాప్తి అయ్యిందా? ఆ సమయంలో మేము ముందుకు వెళ్తున్నాం అని అనుభవం చేసుకుంటారు కానీ అలా ముందుకు వెళ్ళటం అనేది ముందుకు వెళ్ళటం కాదు, కర్మ బంధన యొక్క లెక్కలఖాతాని జమ చేసుకున్నారు. దానికి ఏమి ఫలితం వస్తుంది? కర్మబంధనలో చిక్కుకున్న ఆత్మ బాబాతో సంబంధాన్ని అనుభవం చేసుకోలేదు. కర్మబంధన అనే భారంతో ఉన్న ఆత్మ స్మృతి యాత్రలో సంపూర్ణ స్థితి యొక్క అనుభవం చేసుకోలేదు, ఇలాంటి వారు స్మృతి అనే విషయంలో సదా బలహీనంగానే ఉంటారు. జ్ఞానం వినటం మరియు వినిపించటంలో చాలా తెలివైనవారిగా ఉంటారు, తెలివైనవారిగా (సైన్సుబుల్) ఉంటారు కానీ సారయుక్తంగా (ఎసెన్సుబుల్) ఉండలేరు. సేవాధారిగా ఉంటారు కానీ విఘ్నవినాశకులుగా ఉండరు. సేవను వృద్ధి చేస్తారు కానీ విధిపూర్వకంగా వృద్ధి జరుగదు. అందువలన ఇటువంటి కర్మబంధన యొక్క భారం కారణంగా స్పీకర్‌గా కాగలరు కానీ స్పీడ్‌గా వెళ్ళలేరు. అంటే ఎగిరేకళ అనే వేగం ఉండదు. ఇలా రెండు రకాలైన దేహ సంబంధాలు కూడా మహాత్యాగిగా కానివ్వవు. అందువలన మొదట ఈ దేహ సంబంధాలను పరిశీలించుకోండి – ఏ ఆత్మ యొక్క సంబంధంలో అయినా అసహ్య భావన యొక్క సంబంధం లేదా ప్రాప్తి పొందాలని కానీ, తోడు చేసుకోవాలని కానీ తగుల్పాటు యొక్క సంబంధం లేదు కదా! అంటే బుద్ధి యొక్క లొంగపాటు లేదు కదా! మాటిమాటికి బుద్ధి వెళ్తుంది లేదా లొంగుపాటు ఉంది అంటే భారం ఉన్నట్లే. భారం కల్గిన వస్తువు వంగిపోతుంది. అదేవిధంగా ఇక్కడ కూడా కర్మల భారం తయారవుతుంది అందువలన బుద్ధి యొక్క లొంగుపాటు వద్దు అనుకున్నా కానీ అటేవెళ్ళిపోతుంది. అర్థమైందా – ఇప్పుడు అయితే కేవలం దేహసంబంధం యొక్క విషయం చెప్పాను. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి– దేహ సంబంధాలను త్యాగం చేసానా? లేక లౌకికాన్ని వదిలేసి

Created by Universal Document Converter

అలౌకికంలో జోడించారా? కర్మాతీతంగా అయ్యే ఆత్మలు కనుక ఈ బంధనని కూడా త్యాగం చేయండి. ఈ సంబంధాలను త్యాగం చేయటమే బ్రాహ్మణుల కొరకు త్యాగం. కనుక ఈ త్యాగం యొక్క పరిభాష అర్ధమైందా! మిగిలినవి తర్వాత చెప్తాను. త్యాగం యొక్క సప్తాహకోర్సు నడుస్తుంది. ఈరోజు యొక్క పాఠం పక్కా అయ్యిందా? బ్రాహ్మణుల యొక్క విశేషతయే మహాత్యాగి. త్యాగం లేకుండా భాగ్యాన్ని పొందలేరు. బ్రహ్మకుమారీలు, కుమారులు అయ్యాం అంటే త్యాగి అయిపోయాం అని భావించటం లేదు కదా! బ్రహ్మకుమారీ, కుమారులకి త్యాగం యొక్క పరిభాష గుహ్యంగా ఉంటుంది. అర్ధమైందా! మంచిది.

ఈవిధంగా సదా నిస్వార్ధంగా ఉండే ఆత్మలకు, సర్వుల కళ్యాణ కారులకు, సర్వ ప్రాప్తులను సేవలో ఉపయోగించి జమ చేసుకునేవారికి, సదా దాత యొక్క పిల్లలుగా అయ్యి ఇచ్చేవారికి, తీసుకోవాలి అనే అల్పకాలిక ప్రాప్తి నుండి నిష్కామిగా అయ్యేవారికి, సదా సర్వుల పట్ల శుభభావన, కళ్యాణం యొక్క కామన ఉంచుకునే మహాదాని, వరదాని శ్రేష్ట ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## వ్యర్ధాన్ని త్యాగం చేసి సమర్ధంగా అవ్వండి .....11-4-82

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వ వికర్మాజీత్ అంటే వికర్మలను సన్యసించిన ఆత్మలను చూస్తున్నారు. బ్రాహ్మణాత్మగా అవ్వటం అంటే శ్రేష్ట కర్మ చేయటం మరియు వికర్మలను సన్యసించటం. ప్రతి బ్రాహ్మణ పిల్లవాడు బ్రాహ్మణులుగా అవుతూనే మేమందరం ఇప్పుడు వికర్మి నుండి సుకర్మిగా అవుతాం అనే శ్రేష్ట సంకల్పం చేసారు. సుకర్మ చేసే ఆత్మయే శ్రేష్ట బ్రాహ్మణాత్మగా పిలవబడుతుంది. మీ సంకల్పమే- వికర్మాజీత్ అవ్వాలి. మొట్టమొదట ఇదే లక్ష్యాన్ని అందరూ ధారణ చేసారు కదా! ఈ లక్ష్యాన్ని పెట్టుకుంటూ శ్రేష్టలక్షణాలని ధారణ చేస్తున్నారు. వికర్మలను సన్యసించి వికర్మాజీత్‌గా అయ్యానా? అని మిమ్మల్ని మీరు అడగండి. ఏవిధంగా అయితే లౌకిక ప్రపంచంలో కూడా ఉన్నతమైన రాయల్ కులానికి చెందిన ఆత్మలకి సాధారణ నడవడిక ఉండదు అదేవిధంగా సుకర్మి ఆత్మలైన మీరు వికర్మ చేయకూడదు. ఏవిధంగా అయితే హద్దు యొక్క వైష్ణవులు ఏ తామసిక పదార్ధాన్ని స్వీకరించరో అదేవిధంగా వికర్మాజీత్ విష్ణువంశీయులు అయిన మీరు వికర్మ లేదా వికల్పాల యొక్క తమోగుణీ కర్మ లేదా సంకల్పం చేయకూడదు. బ్రాహ్మణ ధర్మం యొక్క లెక్కనుసరించి ఇది నిషేదం. మీ దగ్గరకి వచ్చే జిజ్ఞాసువులకి కూడా సహజయోగిగా అవ్వడానికి ఈ విషయాలు నిషేధం అని డైరెక్షన్స్ వ్రాస్తారు కదా! అదేవిధంగా బ్రాహ్మణులు అయిన మీ కొరకు ఏమేమి నిషేదమో మంచిగా తెలుసా? తెలియటం అయితే అందరికీ తెలుసు, అంగీకరిస్తున్నారు కూడా కానీ నెంబరువారీగా నడుస్తున్నారు. ఇలాంటి పిల్లలని చూసి, బాప్‌దాదాకి నవ్వు వచ్చే ఒక కథ జ్ఞాపకం వచ్చింది, అది మీరు కూడా చెప్తూ ఉంటారు. అంగీకరిస్తూ, చెప్తూ కూడా చేసేస్తున్నారు. ఇతరులకి మీరు చిలుక కథ చెప్తారు కదా! చెప్తూ ఉన్నారు మరియు చేస్తూ ఉన్నారు కూడా, ఇటువంటి వారిని ఏమంటారు? ఇలా చేయటం బ్రాహ్మణాత్మలకి శ్రేష్టంగా అనిపిస్తుందా? ఎందుకంటే బ్రాహ్మణులు అంటే శ్రేష్టమైనవారు. శ్రేష్టత


Created by Universal Document Converter